


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  శనివారం 13 నవంబరు 2021  సంపుటి : 03  సంచిక : 86  పేజీలు : 4  వెల : రూ 3-00


## రైతుల ముసుగులో టీడీపీ నేతలు పాదయాత్రలు చేస్తున్నారు: పేర్ని నాని



తాడేపల్లి: ప్రపంచంలో అతిపెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేది చంద్రబాబు నాయుడేనని ఏపీ రవాణా, సమాచారశాఖ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. నిజమైన రైతులను చందబాబు మోసం చేశారని మండిపడ్డారు. పాదయాత్ర పేరుతో చంద్రబాబు మరోసారి మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ముసుగులో టీడీపీ నేతలు పాదయాత్రలు చేస్తున్నారని, కోర్టులను కూడా మోసం చేసి టీడీపీ దొంగ యాత్రలు చేస్తోందని అన్నారు.చదవండి: 'ఆ ప్రశ్నకు టీడీపీ నుంచి ఇంతవరకు సమాధానమే లేదు'పాదయాత్ర పేరుతో టీడీపీ నేతలు నల్లడబ్బును తెల్లడబ్బుగా మార్చుకుంటున్నారని మంత్రి పేర్ని నాని విమర్శించారు. రైతుల పేరుతో రియల్ ఎస్టేల్ వ్యాపారులు యాత్రచేస్తున్నారని, చంద్రబాబు, ఏజెంట్లు, బినామీలు పాదయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ యాత్రకు నిర్మాత, దర్శకుడు, స్క్రీన్‌పై చంద్రబాబేనని విమర్శించారు. పార్టీ కార్యకర్తలను కూడా చంద్రబాబు దిగజార్చుతున్నారని అన్నారు. రైతుల పేరుతో ఉన్న పెట్టుబడిదారుల్ని నట్టేట ముంచిందెవరని ప్రశ్నించారు.


### భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం: ఏపీఎన్జీఓ నేత బండి

అమరావతి: రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాస్ తెలిపారు. పీఆర్సీ సహా ఉద్యోగుల ఆర్థిక




పరమైన అంశాలపై అధికారుల ఏర్పాటు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని ఉద్యోగ సంఘాలు బహిష్కరించాయి. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పీఆర్సీ రిపోర్ట్ ఇస్తామని నాలుగుసార్లు తిప్పించుకున్నారని ఆయన ఆరోపించారు. గత నెలాఖరు వరకు పీఆర్సీ ఇస్తామని ప్రభుత్వ సలహాదారు చెప్పారన్నారు. పీఆర్సీని ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పీఆర్సీ రిపోర్ట్‌ను ఎందుకు దాస్తోం దన్నారు. రిపోర్ట్ ఇచ్చి మూడేళ్లయ్యిందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్బీఐ కొత్త స్కీమ్‌లతో.. పెట్టుబడులు విస్తృతం: మోదీ




న్యూఢిల్లీ: వినియోగదారుల కేంద్రీకృతమైన రెండు ఆర్బీఐ స్కీమ్‌లను ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆర్బీఐ రిటేల్ డైరెక్ట్ స్కీమ్‌తో పాటు రిజర్వ్ బ్యాంక్–ఇంటగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ స్కీమ్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. కస్టమర్ కేంద్రీకృతమైన ఈ రెండు కొత్త స్కీమ్‌ల వల్ల పెట్టుబడుల రంగం విస్తరిస్తుందన్నారు. దీంతో మూలధన మార్కెట్ మరింత సులువు అవుతుందని, రక్షణాత్మకంగా మారుతుందన్నారు. ప్రభుత్వ సెక్యూర్టీ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఈ కొత్త స్కీమ్‌లకు చిన్న ఇన్వెస్టర్లకు డైరెక్ట్ యాక్సిస్ ఉంటుందని మోదీ తెలిపారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ కోసం బలమైన బ్యాకింగ్ వ్యవస్థ అవసరమని ప్రధాని చెప్పారు. సులభతరమైన పెట్టుబడులతో పాటు బ్యాంకింగ్ వ్యవస్థపై సామాన్యుల నమ్మకం చాలా కీలకమన్నారు. గడిచిన ఏడేళ్లలో ఎన్పీఏలను చాలా పారదర్శకంగా చూశామని, తీర్మానాలు.. రికవరీలపై దృష్టిపెట్టామని, ఈ సంస్కరణలతో బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతమవుతోందన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా రైతు ధర్నాలు..

### పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు





హైదరాబాద్ : యాసంగిలో వరి ధాన్యం కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు ధర్నాలు నిర్వహించారు. జిల్లా, మండల కేంద్రాల్లో నిర్వహించిన రైతు ధర్నాల్లో పాల్గొనేందుకు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా తరలివచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్, సిద్దిపేట జిల్లాలో హరీశ్‌రావు, ఖమ్మంలో పువ్వాడ అజయ్, నిర్మల్‌లో ఇంద్రకరణ్ రెడ్డి, సూర్యాపేటలో జగదీశ్ రెడ్డి, వనపర్తిలో నిరంజన్ రెడ్డి, హైదరాబాద్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, వరంగల్‌లో ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదించారు. ధాన్యం కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు ప్లకార్డులు ప్రదర్శించారు.కేంద్రానికి వ్యతిరేకంగా రైతుల నినాదాలు..తెలంగాణ కు ఒక న్యాయం పంజాబ్ కు ఒక న్యాయమాతెలంగాణ భారతదేశంలో భాగం కాదాతెలంగాణ రైతులు పండించిన వరి ధ్యాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు కొనదు..తెలంగాణ రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయాలి..తెలంగాణ రైతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఇంత కక్ష ఎందుకుకేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి..తెలంగాణ రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొంటుందా కొనదా స్పష్టం చేయాలి..!రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయమంటే? కార్లు ఎక్కించి చంపుతారాఇది ఎక్కడి న్యాయం.

## ప్రచారానికి భారతి...

విజయవాడ, నవంబర్ 12, (న్యూస్ పల్స్)వచ్చే ఎన్నికలు వైసీపీకి కీలకం. ముఖ్యంగా జగన్ ఈసారి గెలిచి తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో లేకుండా చేయాలని భావిస్తున్నారు. టీడీపీ టార్గెట్ గానే జగన్ అడుగులు పడుతున్నాయి. అయితే ఈసారి ఎన్నికల్లో జగన్ ఒక్కరే ప్రచార బాధ్యతలను తీసుకోవాల్సి ఉంటుంది. జగన్ కు అంతకు మించి అవకాశం లేదు. వైసీపీలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి జనంలోకి వెళ్లగలిగిన నేత జగన్ ఒక్కరే కన్పిస్తున్నారు.గత ఎన్నికలు ఇందుకు భిన్నం. జగన్ దాదాపు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఈసారి అధికారంలో ఉండటంతో అది సాధ్యం కాదు. బస్సు యాత్ర వంటివి మాత్రమే చేయాల్సి ఉంటుంది. 175 నియోజకవర్గాల్లోనూ పర్యటించాల్సి ఉంటుంది. ఇక గత ఎన్నికల్లో జగన్ కు అండగా చెల్లెలు షర్మిల, తల్లి విజయమ్మ ఉన్నారు. వారు ఎన్నికల ప్రచార



బాధ్యతను తమ భుజానికెత్తుకున్నారు. ప్రధానంగా షర్మిల రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో ప్రచారం చేసి అన్నకు అండగా నిలిచారుకానీ ఈసారి షర్మిల కూడా జగన్ కు మద్దతు తెలిపే అవకాశం లేదు. విజయమ్మ కూడా అనుమానమే. రెండు, మూడు సభలు తప్పించి అంతకు మించి ఆమె పాల్గొనకపోవచ్చంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన సతీమణి భారతిని రాజకీయంగా ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటి వరకూ భారతి పారిశ్రామికవేత్త, గృహిణిగానే బాధ్యతలను నిర్వర్తించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆమె తాడేపల్లిలోనే ఉంటూ జగన్ బాగోగులు చూసుకుంటున్నారు.భారతి జగన్ కు మద్దతుగా గత ఎన్నికల్లో పులివెందుల్లో ఇంటింటి ప్రచారం చేశారు కాని, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించలేదు. అయితే ఈసారి భారతిని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలని జగన్ నిర్ణయించారని తెలిసింది. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు భారతి ప్రచారం ఉపయోగపడుతుందన్న అంచనాలో ఉన్నారు. భారతి ఇంతవరకూ పబ్లిక్ మీటింగ్ లో పాల్గొనలేదు. దీనిపై శిక్షణ కూడా తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద వచ్చే ఎన్నికలకు భారతి వైసీపీలో కీలకం కాబోతున్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో మంత్రి మేకపాటి భేటీ

న్యూఢిల్లీ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డితో పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో



పర్యాటకాభివృద్ధిపై కేంద్ర మంత్రికి ప్రతిపాదనలను సమర్పించారు. సోమశిల ప్రాజెక్టు పరిసరాలు సహా అనంతసాగరం, సంగం మండలాల్లో పర్యాటక ప్రదేశాలుగా మార్చే అవకాశంగల ప్రాంతాల గురించి వివరించారు. సోమశిల ప్రాజెక్టు సమీపంలో పురాతన కట్టడాలు, ప్రాచీన చరిత్ర కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దాలని వినతిపత్రం ఇచ్చారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా పరిధిలోని ల పర్యాటక ప్రదేశాలపై కేంద్ర మంత్రి ఆరా తీసారు. టెంపుల్ టూరిజం అభివృద్ధికి నెల్లూరు జిల్లాలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి మేకపాటి తెలిపారు.

## విద్వేషం విరజిమ్ముతున్న బీజేపీ, ఆరెస్సెస్: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ఆర్ఎస్ఎస్, బీజేపీల విద్వేష సిద్ధాంతం తాము అనుసరించే జాతీయవాద సిద్ధాంతాన్ని మరుగునపడేలా చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ శుక్రవారం జన్ జాగరణ్ అభియాన్ శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ మనకు ఇష్టమున్నా లేకున్నా ఆర్ఎస్ఎస్, బీజేపీల విభజిత రాజకీయాలు, విద్వేష సిద్ధాంతం, కాంగ్రెస్ పార్టీ అనుసరించే ప్రేమపూర్వక, జాతీయవాద సిద్ధాంతాన్ని తోసిరాజేస్తోందని మనం దీన్ని అంగీకరించాలని అన్నారు.ఎంతోకాలం మనం దీన్ని అంగీకరించకుండా ఉండలేమని పేర్కొన్నారు. మన



సిద్ధాంతమే సజీవమైనది, మేలైనది అయినా విద్వేష సిద్ధాంతమే ముందుకొస్తోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ విద్వేష, విభజిత రాజకీయాలపై రాహుల్ గాంధీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు కొంతకాలంగా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

## కేంద్ర మంత్రి ఆర్కే సింగ్‌తో ఏపీ పరిశ్రమల మంత్రి భేటీ



న్యూఢిల్లీ: ఏపీ పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌తో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి భేటీ శుక్రవారం అయ్యారు. ఈ భేటీలో 'రాష్ట్రంలో సోలార్ ప్యానెల్ ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కోరారు. మన్నవరం,కొప్పర్తి పారిశ్రామికవాడలో సోలార్ ప్యానెల్ ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కోల్ ఇండియా, పవర్ మినిస్ట్రీ సహకారంతో 3 ప్లాంట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఈ పరిశ్రమలకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందనిని కేంద్రమంత్రికి తెలిపినట్లు మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు.



## ఆ పార్టీలకు ఓటేసినా ఉపయోగం లేదు: మంత్రి అనిల్ కుమార్

నెల్లూరు: నెల్లూరు కార్పొరేషన్‌లో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శుక్రవారం జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ 54వ డివిజన్ అభ్యర్థి షఫియా బేగంతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిల్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఇస్లాంపేట, భగత్‌సింగ్ కాలనీల్లో ఒక్క ఇల్లు కూడా



తొలగించమని స్పష్టం చేశారు. టీడీపీ, సీపీఎం నేతల దుష్ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ఆ పార్టీలకు ఓటేసినా ఉపయోగం లేదని, ఆ విషయాన్ని టీడీపీ నేతలే చెబుతున్నారని ఎద్దేవా చేశారు.ఓటు చాలా విలువైనదని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కార్పొరేషన్‌లో 54 డివిజన్లు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోబోతోందని అన్నారు.

# సంపాదకీయం

శనివారం 13 నవంబరు 2021

## కాటికి పంపుతున్న కాలుష్యం

ప్రస్తుతం ప్రజలకు కన్నీళ్లు ఎక్కువగా వస్తున్నాయి. ఉమ్మి రంగు నల్లగా మారింది. నిరంతరం గొంతు నొప్పులు.. ఊపిరి నుంచి ఈలలు వస్తున్నాయి. కాలుష్యం పెరిగిపోవడంతో ఇలాంటి సమస్యలు ఎక్కువయ్యాయి. 2020లో లాన్సెట్ మ్యాగజైన్‌లో ప్రచురించిన నివేదిక ప్రకారం, 2019లో వాయు కాలుష్యం కారణంగా భారతదేశంలో దాదాపు 17 లక్షల మంది మరణించారు..కాలుష్యం కారణంగా శ్వాసకోశ నాళికలలో ఉండే శ్లేష్మం తీవ్రంగా ప్రభావితమైంది. వాటిల్లో వాపు వల్ల సామాన్యులకు దగ్గు, జలుబు సమస్యలు ఎక్కువయ్యాయి. న్యూఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్‌లోని రెస్పిరేటరీ అండ్ క్రిటికల్ కేర్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ విని కాంత్రో మాట్లాడుతూ గాలిలో కాలుష్య కారకాలు పెరగడం వల్ల ఆస్తమా, సిఓపిడి, క్రానిక్ పల్మనరీ లంగ్ డిసీజ్ రోగుల సమస్యలు సాధారణ రోజులతో పోలిస్తే 50% పెరిగాయని చెప్పారు.ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్.. పరాస్ హాస్పటల్‌లలో కొత్త శ్వాసకోశ రోగుల సంఖ్య 10% పెరిగింది. పరాస్ హాస్పిటల్‌లోని పల్మోనాలజీ విభాగాధిపతి డాక్టర్ అరుణేష్ కుమార్, ఇప్పుడు ఆసుపత్రికి వస్తున్న పేషెంట్స్ లో చాలామంది రోగులకు ఇంతకు ముందెన్నడూ ఛాతీ సమస్యలు లేవని చెబుతున్నారు.దీర్ఘకాలిక బ్రోన్కైటిస్‌కు ధూమపానం కారణమని చెబుతున్నారు. అయితే ఈ రోజుల్లో కాలుష్య విషం ఈ వ్యాధికి కారణం అవుతోంది. ఈ సీజన్‌లో బలమైన గాలి లేకపోవడం వల్ల, గాలిలో ఉండే కాలుష్యం శ్వాసకోశ సంబంధిత వైరల్, బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను పెంచుతుంది. రోగనిరోధక శక్తి పరంగా బలహీనమైన వ్యక్తులకు ఈ వ్యాధులు సులభంగా అంటుకుంటాయి.ఢిల్లీలోని ఉమెన్స్ హౌసింగ్ ట్రస్ట్ 2021లో జరిపిన అధ్యయనంలో , నిర్మాణ స్థలాల్లో పనిచేసే మహిళలు పార్శ్వగూని బాధితులుగా మారినట్లు కనుగొన్నారు. ఇది శ్వాసకోశ వ్యాధి. అంతే కాదు స్లర్రీ, సిమెంటు వంటి నిర్మాణ సామగ్రిని తలపై మోస్తుండటంతో వాటి ధూళి ముఖంపై పడుతుంటుంది. ఇది కూడా వారి శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణంగా పరిగణించారు. ఈ సైట్లలో పనిచేసే మహిళలు పునరావాస కాలనీలలో ఇరుకైన ఇళ్లలో నివసిస్తారు. ఇటుక పొయ్యిపై వంట చేసే సమయంలో వెలువడే పొగ వారి ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. పర్పస్, క్లీన్ ఎయిర్ ఫండ్, అటూఖీ కన్సల్టెంట్ సహకారంతో నిర్వహించిన ఈ అధ్యయనం, నిర్మాణ ప్రదేశాలలో తల్లులతో నివసించే పిల్లల ఊపిరితిత్తులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని చెబుతోంది.నిర్మాణాల వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా, ప్రభుత్వం నిర్మాణ పనులను చాలాసార్లు నిషేధించింది. ఈ అధ్యయనంతో సంబంధం ఉన్న సీనియర్ పరిశోధకురాలు రోష్ని దివాకర్ మాట్లాడుతూ, పని ఆగిపోయినప్పుడు ఈ మహిళలు నిరుద్యోగులు అవుతారు. చాలా మంది భర్తలు కూడా ఇక్కడే పనిచేస్తున్నారు కాబట్టి. తద్వారా కుటుంబం మొత్తానికి జీవనాధారం లేకుండా పోతుంది. ఇక్కడ పనిచేస్తున్న స్త్రీలలో చాలా మంది వితంతువులు (10%). మరికొందరు విడాకులు తీసుకున్నవారు. మరికొందరు మహిళలు తమ భర్తల నుంచి విడివిడిగా జీవిస్తున్నారు. పని లేనప్పుడు, అది మరింత అధ్వాన్నమైన స్థితికి చేరుకుంటుంది. ఈ అధ్యయనంలో 77% మంది మహిళా కార్మికులకు నిర్మాణ ప్రదేశాల నుండి కలుషితమైన గాలి తమ ఊపిరితిత్తులను దెబ్బతీస్తుందని తెలుసు. 52% మందికి ఎర్రటి కళ్ళు, 49% మందికి శ్వాసకోశ సమస్యలు ఉన్నాయి. దాదాపు 45% మందికి చర్మ వ్యాధులు వస్తాయి. దాదాపు 4% మంది కూడా గుండె సమస్యలతో బాధపడుతున్నారు.ఎక్కువ సేపు కలుషితమైన గాలిని పీల్చడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుందని మరిన్ని అధ్యయనాలు కనుగొన్నాయి. మూత్రపిండాలు, గుండె, మెదడు వ్యాధులతో బాధపడేవారికి శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో, మీరు తక్కువ కాలుష్యం ఉన్న ప్రదేశానికి ఖచ్చితంగా వెళ్ళాలి. వీలైతే, గర్భిణీ స్త్రీల గదిలో ఎయిర్ ప్యూరిఫైయర్ ఉపయోగించండి.యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఉసిరిని తినండి. ఇందులో విటమిన్ 'సి' ఉంటుంది. ముల్లంగి తినడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ సమయంలో మార్నింగ్ వాక్ చేయడం మానుకోండి. తెల్లవారుజామున చల్లగాలి విపరీతంగా వీస్తోంది. మధ్యాహ్నం తర్వాత వేడి కారణంగా గాలి పెరుగుతుంది. కాబట్టి నడక సమయం మధ్యాహ్నం తర్వాత సాయంతరానికి ముందు మంచిది. కార్డియోవాస్కులర్, డయాబెటిస్ ఉన్న రోగులు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు ఎక్కువ అవకాశం ఉంది. వైద్యుడిని అడగడం ద్వారా వార్షిక ఫ్లూ ఇంజెక్షన్ ఇవ్వవచ్చు. ఈ ఇంజెక్షన్‌లో, కొత్త వేరియంట్‌లను దృష్టిలో ఉంచుకుని ప్రతిసారీ కొత్త మార్పులు చేస్తారు. ఇది సెప్టెంబర్-నవంబర్ నెలలో తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గుండె, మెదడు, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో దీర్ఘకాలంగా బాధపడే వారు దీనిని తీసుకోవచ్చు.

# టీడీపీ గూటికి రావెల..?




గుంటూరు, నవంబర్ 12, (న్యూస్ పల్స్)సత్యం చెప్పే హరిచ్చంద్రులం.. అవసరానికో అబద్ధం అన్నట్టు.. రాజకీయ నాయకుల నిర్ణయాలు చిత్ర విచిత్రంగా ఉంటాయి. వచ్చిన అవకాశాలను అనుకూలంగా మలుచుకోవడంలో పొలిటీషియన్స్‌ను మించివాళ్లు ఉండరు. గుంటూరు పాలిటిక్స్‌లో ఇప్పుడదే జరుగుతోంది. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబుకు బాగా కలిసొచ్చిందనే చర్చ మొదలైంది.రెండేళ్ల క్రితం రావెల బీజేపీలో చేరారు. కాషాయం కండువా కప్పుకొని కనిపిస్తున్నా.. ఆయన మనసంతా టీడీపీలో ఉన్నట్టు, సైకిల్‌ను బాగా మిస్సవుతున్నట్టు అతని సన్నిహితులు చెబుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరినా.. తిరిగి టీడీపీలోకి వచ్చే అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర రావెలకు ఇప్పుడా అవకావాన్ని కల్పించిందని, అందుకే తాటికొండలో మొదలైన పాదయాత్రను అంతా తానై తిరుమల వరకు నడిపించేందుకు రావెల ప్లాన్ సుకున్నారని తెలుస్తోంది.పాదయాత్రకు ఏ పార్టీ నాయకులు వచ్చినా వారిని ఆహ్వానించి సందడి చేస్తున్నారు రావెల. ముఖ్యంగా టీడీపీ నేతలు ఎరపతినేని, ధూళిపాళ్ల, ప్రత్తిపాటి లాంటి సీనియర్ లీడర్లను అంటుకుని తిరుగుతున్నారు. టీడీపీ నేతలు కూడా రావెల అనవసరంగా బీజేపీలోకి వెళ్లారని కార్యకర్తలతో చెబుతున్నారు. రావెల కూడా నేనెప్పుడూ మీ వాడినే అంటూ వారిని కుషీ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మందకృష్ణ, చంద్రబాబుల మధ్య జరిగిన రహస్య భేటీలో రావెల కీలకంగా పనిచేశారని కూడా తెలుస్తోంది. దీంతో టీడీపీలోకి రావెల రీ ఎంట్రీ ఖాయమని, అధినేత అంగీకారం కూడా ఉందనే ప్రచారం మొదలైంది.ప్రస్తుతం ఆంధ్రాలో రాజకీయం చేయాలంటే టీడీపీ, లేదా వైసీపీలో ఉండటం ఒక్కటే మార్గమని, బీజేపీలో ఉండటం వల్ల లాభం లేదని రావెల ఫీలవుతున్నట్టు సమాచారం. ఎలాగూ వైసీపీలో చేరే ఛాన్స్ లేకపోవడం, తనను మంత్రిని చేసిన చంద్రబాబుపై కృతజ్ఞత ఉండటంతో.. సైకిల్ ఎక్కడం ఒక్కటే తనముందున్న మార్గం అని రావెల భావిస్తున్నట్టు తెలుస్తోంది. టీడీపీ కూడా రావెల రీ ఎంట్రీతో ఎస్సీ ఓటు బ్యాంకును ఆకట్టుకోవచ్చుని ఆలోచిస్తోంది. అందుకే అవకాశం దొరికినప్పుడల్లా రావెలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. మరి ఫైనల్ డెసిషన్ ఎలా ఉంటుందో చూడాలి

# పత్తి తుకాల్లో మోసం



కర్నూలు, నవంబర్ 12, (న్యూస్ పల్స్)ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను విక్రయానికి తెచ్చిన రైతులను నిలువునా దోచుకుంటున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మార్కెట్ యార్డులో పత్తి తూకాల్లో మోసాలు చోటుచేసుకుటుండటంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. ఒక్కో పత్తి బోరెం (దాదాపు 300 కిలోల నుంచి 500 కిలోల వరకు సంచిని బట్టి) ఐదు కిలోల నుంచి ఎనిమిది కిలోల వరకు తూకాల్లో తక్కువ చూపించి మోసగిస్తున్నారు. రాయలసీమలో పేరుగాంచిన ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వేమెన్‌లు(కాటాదారులు) మోసాలకు పాల్పడుతున్నారు. ఆదోని మార్కెట్ యార్డుకు కర్నూలు జిల్లా రైతులేగాక అనంతపురం, మహబూబ్‌నగర్, సిరుగుప్ప, బళ్లారి జిల్లాల నుంచి నిత్యం వందలాది మంది రైతులు పత్తి పంటను తీసుకువస్తారు. రోజు 15 వేల నుంచి 25 వేల క్వింటాళ్ల వరకు యార్డుకు విక్రయానికి వస్తాయి. సీజన్‌లో అయితే రోజుకు 35 వేల క్వింటాళ్లకు పైగా పత్తి యార్డుకు వస్తుంది. వ్యవసాయ మార్కెట్ యార్డులో తూకాల్లో మోసాలు జరగకుండా చూడాల్సిన మార్కెట్ కమిటీ 65 మంది వేమెన్స్ (కాటాదారులను) చేసింది. యార్డులో 355 పైగా దుకాణాలు ఉన్నాయి. దుకాణానికి ఐదు నుంచి పది మంది వేమెన్‌లను పత్తిని తూకం వేసేందుకు కేటాయించారు. టెండర్ పూర్తైన వెంటనే వారికి కేటాయించిన కమిషన్ ఏజెంట్ వద్ద తూకాలు వేయడం, రోజూ ఎన్ని క్వింటాళ్లు తూకాలు వేశారో ఆ వివరాలను మార్కెట్ కమిటీకి కాటాదారులు అందించాల్సి ఉంటుంది. వ్యాపారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి కొందరు కాటాదారులు తక్కువ తూకం చూపి రైతులను దగా చేస్తున్నారు. ఈ నెల మూడో తేదీ ఓ కమిషన్ దుకాణంలో పత్తిని తూకం వేయడంలో రైతుకు అనుమానం రావడంతో వివాదం మొదలైంది. రెండోసారి తూకం వేయడంతో మోసం బయట పడింది. ఈ వ్యవహారంలో వేమెన్, హమాలీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుని గొడవకు దిగారు. ఈ వివాదం కారణంగా తూకాల్లో జరిగిన మోసం బయటపడింది. చివరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. తమపై తప్పుడు కేసు నమోదు చేయించారని హమాలీలు సమ్మెకు దిగారు. మార్కెట్ యార్డు కార్యదర్శి, ఛైర్మన్ ఇరువర్గాల మధ్య రాజీ చేశారు. తూకాల్లో పారదర్శకత కోసం ఎనిమిదేళ్ల క్రితం రాష్ట్రంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ కాటాలను ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రవేశపెట్టారు. తమ అక్రమాలు బయటపడతాయని ఎలక్ట్రానిక్ కాటాలను అప్పుడు కొంత మంది వ్యతిరేకించినా విజయవంతంగా అమలు చేశారు. అయినా కొంత మంది అక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు. పర్యవేక్షణ లోపం కారణంగా మోసాలు జరుగుతున్నాయి. రోజుకు పది వేల క్వింటాళ్ల పత్తి మార్కెట్‌కు వస్తే అందులో దాదాపు 500 కిలోలు రైతులు నష్టపోతున్నారు. తూకాల్లో మోసాల వైపు మార్కెట్ యార్డు, తూనికలు కొలతల శాఖ అధికారులు చూడడం లేదని రైతులు వాపోతున్నారు.వ్యవసాయ మార్కెట్ యార్డులో పంట దిగుబడుల తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు మైక్ ద్వారా మోసాల గురించి అనౌన్స్ చేస్తూనే ఉన్నాం. అయినా మోసాలకు పాల్పడినట్లు రైతులు భావిస్తే లిఖితపూర్వకంగా తమకు ఫిర్యాదు చేయాలి. విచారించి సంబంధిత కమిషన్ ఏజెంట్, వ్యాపారిపై చర్యలు తీసుకుంటాం.

# తగ్గుతున్న చెరకు సాగు విస్తీర్ణం



విశాఖపట్టణం, నవంబర్ 12, (న్యూస్ పల్స్)చెరకు సాగు... రైతుకు చేదుగా మారుతోంది. ఒక వైపు చెరకు పంట గిట్టుబాటు కాక... పెట్టిన పెట్టుబడి రాక... రైతు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నాడు. మరో వైపు సుగర్ ఫ్యాక్టరీలు నెలల తరబడి బకాయిలు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ఫలితంగా చెరకు సాగు వదిలి ప్రత్యామ్నాయ పంటల వైపు చూస్తున్నాడు. దీంతో జిల్లాలో ప్రతి ఏటా చెరకు సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. జిల్లాలో సహకార చక్కెర ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా చేసిన రైతులు బకాయిల కోసం ఎదురుచూస్తున్నారు. 2020-21 కాలంలో చెరకు సరఫరా చేసిన రైతులకు గోవాడ, తాండవ, ఏటికొప్పాక సహకార చక్కెర ఫ్యాక్టరీలు రూ.27.17 కోట్లు చెల్లించాల్సివుంది. మూడు ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా చేసిన రైతులు దాదాపు 30 వేల మందికిపైగా వున్నారు. గోవాడ ఫ్యాక్టరీ నుంచి రూ.7.78 కోట్లు, తాండవ నుంచి రూ.10.65 కోట్లు, ఏటికొప్పాక నుంచి రూ.8.74 కోట్లు రైతులకు చెల్లించాల్సివుంది. దాదాపు ఏడాదవుతున్నా బకాయిలు చెల్లించకపోవడంతో రైతులు పెట్టుబడులకు ప్రయివేటు అప్పులకు తిరుగుతున్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీల్లోవున్న పంచదార నిల్వలు ఆప్కాబ్ అప్పులు తీర్చడానికి సరిపోతుందని ఓ అధికారి తెలిపారు.జిల్లాలోని తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ చాలా కాలంగా మూతపడింది. 2015-16 క్రషింగ్ సీజన్ నుంచి నేటి వరకు ఒక సంవత్సరం తప్పా ఈ ఫ్యాక్టరీ చెరకు క్రషింగ్ చేపట్టలేదు. ఎన్నికల సంవత్సరం కావడం, స్థానికంగా ఉద్యమాలు జరిగిన నేపథ్యంలో 2018-19 సీజన్‌లో 17,600 టన్నుల చెరకు క్రషింగ్ నిర్వహించారు. మరో వైపు జిల్లాలోని ఫ్యాక్టరీల పరిధిలో సాగయ్యే చెరకు విస్తీర్ణం తగ్గుతోంది. చెరకు విస్తీర్ణం పెద్దగా లేకపోవడంతో తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీలు ఈ ఏడాది క్రషింగ్ ప్రారంభించే అవకాశాలు తక్కువగా వున్నాయి. ఈ ఏడాది వరకు గోవాడ ఫ్యాక్టరీలో క్రషింగ్ జరగనుంది.గోవాడ, తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సహకార సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికీకరించి, క్రషింగ్ సామర్థ్యం పెంచే చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు, తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. కాని ఫ్యాక్టరీలు ఆధునికీకరించే పని నేటికీ చేపట్టలేదు.ఫ్యాక్టరీలు సకాలంలో బకాయిలు చెల్లించకపోవడం, గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో చెరకు సాగు బదులు ఇతర పంటల వైపు రైతులు మళ్లుతున్నారు. రైతులు సరుగుడు ఇతర పంటల వైపు మొగ్గుచూపడంతో చెరకు సాధారణ సాగు విస్తీర్ణం కంటే యేటా తగ్గుతూ వస్తోంది. జిల్లాలో చెరకు 75వేల ఎకరాల్లో సాగు కావాల్సివుంది. కానీ సాధారణం కంటే తగ్గిపోతోంది. 2019లో 97,665 ఎకరాల్లో చెరకు సాగుకాగా, 2020లో 62,500 ఎకరాలకు పడిపోయింది. ఈ ఏడాది ఇది మరింత తగ్గి 48,177 ఎకరాలకు పడిపోయింది.

జిల్లా చెరకు సాగు

చెరకు సాధారణ విస్తీర్ణం : 75,000 ఎకరాలు

2021లో సాగు : 48,177 ఎకరాలు

2020లో సాగు : 62,500 ఎకరాలు

2019లో సాగు : 70,665 ఎకరాలు

## ఆంక్షలతో తిరుమల వెలవెల

తిరుమల,నవంబర్ 12, (న్యూస్ పల్స్)కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీనివాసుడికి ప్రపంచ వ్యాప్తంగా కోటానుకోట్ల మంది భక్తులు ఉన్నారు. మొక్కులు చెల్లించుకునేవారు, కోర్కెలు కోరుకునేవారు, పుట్టెంటుకలు తీయించేవారు, పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలా జీవితంలో ఏ శుభకార్యమైనా సరే ఏడాదికి ఒక్కసారైనా స్వామివారిని దర్శించుకుంటారు. ఇలా నిత్యం కళకళలాడే గోవిందుని సన్నిధి మహమ్మారి కరోనాతో ఒక్కసారిగా వెలవెలబోయింది. కరోనా ఆంక్షల నేపథ్యంలో స్వామి దర్శనం సామాన్యుడికి దూరమైంది. ఎప్పుడంటే అప్పుడు బయలుదేరి వెళ్లి ఆ ఏడుకొండలవాడిని దర్శించుకునే భక్తులకు తిరుమల కొండ ఎక్కడానికే అనుమతి లేకుండాపోయింది. కరోనా మహమ్మారి కాస్త తగ్గుముఖం పట్టడంతో ఆంక్షలు సడలించినా స్వామి దర్శనానికి తిప్పలు తప్పడం లేదు. టికెట్టు ఉన్నవారిని మాత్రమే కొండపైకి అనుమతిస్తున్నారు

## వైఎన్ కళాశాల బంద్ విజయవంతం

ఏలూరు నవంబర్ 12, (న్యూస్ పల్స్)పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం వై.ఎన్.కళాశాల బంద్ విజయవంతం అయింది. అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు పి.వాసు ప్రకటించారు శుక్రవారం కళాశాల వద్ద విద్యార్థులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ నాయకులు పి.వాసు మాట్లాడుతూ విద్యార్థులు గత మూడు నెలలుగా శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అణచివేయడంలో భాగంగా అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. విద్యార్థులను ఎంతలా భయపెట్టాలని చూస్తే ఉద్యమం అంతలా విస్తృతం అవుతుందని హెచ్చరించారు, ఒకవైపు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ ల నిర్వహణకు విద్యార్థులపై భారం వేస్తూ మరొకవైపు కళాశాల ప్రైవేట్ అయినా ఫీజులు పెరగవని యాజమాన్యం చెప్పడం మోసం చేయడమే అని అన్నారు పట్టణంలో ప్రజల నుండి ఉద్యమానికి వస్తున్న మద్దతు చూసి భయపడిన యాజమాన్యం వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు.కళాశాల ప్రైవేటీకరణ కావడంతో ఇప్పటివరకు వస్తున్న ప్రభుత్వ నిధులు ఆగిపోతున్నాయి వాటి భారాన్ని విద్యార్థులపై వేస్తారని అన్నారు.అదే కళాశాల ప్రభుత్వ సంస్థ గా మారితే నిర్వహణ ఖర్చు విద్యార్థులపై పడదని ఈ పని చేయడానికి యాజమాన్యం కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వ జీవో నెంబర్ 77 ప్రకారం ప్రభుత్వ పీజీ కళాశాలలో మాత్రమే రియంబర్స్ మెంట్ వస్తుందని వై ఎన్ కళాశాలను ప్రభుత్వ సంస్థ గా మారిస్తే ఈ మేలు విద్యార్థులకు జరుగుతుందని తెలిపారు. ఎయిడెడ్ అధ్యాపకులు ఉన్నప్పుడే వారిని అన్ ఎయిడెడ్ గ్రూపుల్లో కూడా టీచింగ్ కి ఉపయోగించుకునే వారిని ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయిందని అన్నారు దాంతో అధ్యాపకుల భారం కూడా విద్యార్థులపై పడుతుందని తెలిపారు.28 వేల రూపాయల వరకూ ఉన్న అన్ ఎయిడెడ్ గ్రూపుల ఫీజు తో పాటు ప్రైవేటీకరణ వల్ల కళాశాలల నిర్వహణ భారం, సర్టిఫికెట్ కోర్సులు, ఎన్.సి.సి వంటి కోర్సులుతో పాటు సహజంగా ఉండే సంవత్సరానికి రెండు సెమిస్టర్స్ ఫీజు, ల్యాబ్ రికార్డు లు దూరప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థుల ప్రయాణ ఖర్చులు వగైరా భారాలు అన్ని విద్యార్థుల పై పడనున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలు గా మారితేనే నర్సాపురం పరిసర ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుతుంది అని అన్నారు. కళాశాల నిర్మించిన దాతల ఆశయాలు నెరవేరతాయని అన్నారు టౌన్ అధ్యక్ష కార్యదర్సులు వెంకట్, నరసింహ మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని నియోజకవర్గంలోని గ్రామ, గ్రామానికి తీసుకు వెళ్తామని తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు అందరినీ కలిసి సమస్యను వివరించి మద్దతు కొరతామని అన్నారు.పరీక్ష లకు పంపమని, ల్యాబ్ మార్కులు తీసేస్తామనే తాటాకు చప్పుళ్లకు విద్యార్థులు బెదరరనే విషయాన్ని యాజమాన్యం గుర్తించుకోవాలని హితను పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కళాశాల నాయకులు పి.సాగర్,ఐ. పవన్, ఆదిత్య,రాజు జాన్,నిధి,వర్మ,సుమ ,శైలజ,జెజేష్,యువంత్, రాజేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల మధ్య గంజాయి టెన్షన్

విజయనగరం, నవంబర్ 12, (న్యూస్ పల్స్)కొన్నేళ్లుగా ఏవోబీ బార్డర్‌లో గంజాయి సాగు విస్తృతంగా సాగుతుంది. దీంతో ప్రభుత్వం దీనిపై ఉక్కుపాదం మోపుతుంది. విశాఖ ఏజెన్సీలో గంజాయి పంట సాగు చేస్తున్న గిరిజనులు మీడియాతో మాట్లాడారు. మేం ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం లేదు. గంజాయి మొక్కలు సాగు నేరమే అయినా ఎన్నో కష్టాలతో మేం ముందుకు వచ్చాం. ప్రభుత్వం ముందే చెబితే మేం గంజాయి వేసే వాళ్లం కాదు కదా అంటున్న గిరిజ నులు. మా ఆర్థిక స్థితిగతుల ప్రకారమే మేం గంజాయి వేస్తున్నామని గిరిజనులు తెలిపారు. గంజాయి సాగు అక్రమ రవాణా చేస్తున్న వారిలో చాలామంది గిరిజనులే ఉన్నారు. మే,ఏప్రిల్‌లో నెలలో ప్రభుత్వం వారు వచ్చి మాకు అవగాహన కల్పించాలన్నారు. తప్పని తెలిసినా మేం గంజాయి సాగు చేస్తున్నాం. మాజీవన ప్రమాణాలు పెంచుకోవడానికి వేరే మార్గాలు కనిపించడం లేదు. అందు వల్లనే మేం గంజాయి సాగు చేస్తున్నామని, గిరిజనులు అంటున్నారు.గిరిజనుల మాటలు అలా ఉంటే మరో వైపు ప్రభుత్వం ఆపరేష్ పరివర్తన్ పేరిట ప్రభుత్వం గంజాయి తోటలను ధ్వంసం చేస్తుంది. మరోవైపు నక్సలైట్లు ఆపరేషన్ పరివర్తన్ తిప్పికొట్టాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపించ కుండా పంటలను ధ్వంసం చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తూ వేసిన వాల్ పోస్టర్‌లు ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. గంజాయి సాగుతో ప్రతి ఏటా మార్కెట్‌లోకి గంజాయి విపరీతంగా వస్తోంది. ఇప్పటికే ఈ సారి ఆపరేషన్ పరివర్తన్ పేరిట మొత్తం కాకపోయినా పంటలను ధ్వంసం చేయడం ద్వారా, ఎంతో కొంత గంజాయిని మార్కెట్లోకి రాకుండా అడ్డుకోవచ్చని ప్రభుత్వం చూస్తోంది. ఇదిలా ఉంటే, గిరిజ నులు ఈ గంజాయి సాగుతో అనేక చిక్కుల్లో పడుతున్నారు. దీన్ని పండించడం ఒక ఎత్తయితే మార్కెట్లోకి తీసుకురావడం, అక్రమ రవాణాచేస్తూ పోలీ సుల కంట పడుతూ కేసుల పాలవుతూ బలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గంజాయి సాగుపై గిరిజనులకు అవగాహన కల్పించి గంజాయి సాగు చేయకుండా చూడాల్సిన బాధ్యతతోపాటు వారికి ప్రత్యామ్నాయం కల్పించాల్సిన అవసరం ఉంది.

# పార్టీ వర్సెస్ వ్యక్తి

విజయవాడ, నవంబర్ 12, (న్యూస్ పల్స్)ఏపీ టీడీపీ నేతలు ఉన్నట్టుండి నా గుణింతాన్ని వల్లె వేస్తున్నారా? బోసడీకే అంటూ.. రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించిన పట్టాభి రీఎంట్రీ తర్వాత ఇది మరీ ఎక్కువైందా? కొత్త పల్లవిపై టీడీపీ వర్గాల స్పందనేంటి?ార్టీ గొప్పదా.. వ్యక్తులు గొప్పా? ప్రస్తుతం టీడీపీలో ఈ అంశంపైనే చర్చ జరుగుతోంది. దీనికి కారణాలు లేకపోలేదు. బోసడీకే అని విమర్శించి.. రాజకీయ వేడి రగిలించి.. జైలుకెళ్లొచ్చాక.. ఫ్యామిలీతోపాటు విదేశాల్లో రిలాక్స్ అయిన టీడీపీ నేత పట్టాభి.. మీడియా ముందుకొచ్చిన తర్వాత ఈ ప్రశ్న ఎక్కువగా వినిపిస్తోంది. తాను వెనక్కి తగ్గలేదని.. రోజూ విరుచుకుపడతానని చెప్పిన పట్టాభి.. నేను.. నేను.. నేను.. అంటూ కొన్ని నిమిషాలపాటు తన గురించి గొప్పగా చెప్పేసుకున్నారు. మధ్యలో పసుపు సైనికులు అనే పదాలు వాడినప్పటికీ .. నా గుణింతం మధ్యలో అవి తేలిపోయాయి.మీడియా ముందు సడెన్ రీఎంట్రీ ఇచ్చిన పట్టాభి.. ఈవిధంగా నా గుణింతం వల్లె వేయాల్సిన అవసరం ఏమొచ్చింది అని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. పట్టాభి కామెంట్స్ విన్నాక.. టీడీపీలో ఆయన మినహా ఇంకెవరూ ప్రభుత్వాన్ని పెద్దగా విమర్శించడం లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయని చెవులు కొరుక్కుంటున్నారట. ఏసీ రూముల్లో కూర్చొని ప్రెస్‌మీట్స్ పెట్టేవారి కంటే.. ఫీల్డ్‌లో పార్టీ జెండా మోస్తూ బరిలో తొడకొట్టే వారివల్లే టీడీపీ మనుగడలో ఉందని స్వరం పెంచుతున్నారు తమ్ముళు .. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పుంగనూరు పరిధిలోని ఓ గ్రామంలో తొడకొట్టిన ఓ వృద్ధ కార్యకర్త గురించి ప్రస్తావిస్తున్నారట. కష్టాల్లోనూ పార్టీ నిలబడిందంటే అలాంటి కేడర్ వల్లేనని గుర్తు చేస్తున్నారు నేతలు.పట్టాభి తరహాలో కాకున్నా.. పయ్యావుల కేశవ్ అడపాదడపా ప్రెస్‌మీట్స్ పెట్టి ప్రభుత్వాన్ని ఆసాంతం కదిలిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు అభిప్రాయపడుతున్నారు. సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లాంటి వారు సైతం అధికారపార్టీని తమదైన శైలిలో కార్నర్ చేస్తున్న అంశాన్ని మర్చిపోవద్దని చెబుతున్నాయి శ్రేణులు.

# రాజు గారికి కష్టాలు..

విజయనగరం, నవంబర్ 12, (న్యూస్ పల్స్)అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేత. అధికారంలో ఉన్న ఐదేళ్లలో మూడేళ్ల పాటు ఆయన కేంద్రమంత్రిగా పనిచేశారు. టీడీపీ అధినాయకత్వం నిర్ణయంతో మంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అశోక్ గజపతి రాజుకు పార్టీలో కష్టాలు మొదలయ్యాయి. అప్పటి వరకూ అశోక్ గజపతి రాజుకు పార్టీ నాయకత్వం ప్రయారిటీ ఇచ్చేది. కానీ రానురాను ఆయన ప్రాధాన్యత తగ్గించింది. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీలో నెంబర్ 2 ఎవరు అంటే రాజుగారి పేరే అందరూ చెబుతారు.అలాంటి అశోక్ గజపతి రాజు కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికల్లో తాను పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయబోనని చంద్రబాబుకు స్పష్టం చేస్తారట. అయితే కేశినేని నానిలా మాత్రం కాదు. పూర్తిగా రాజకీయాల నుంచి ఆయన తప్పుకోవడం లేదు. కేవలం పార్లమెంటు నియోజకవర్గానికి దూరంగా ఉంటానని మాత్రం అశోక్ గజపతి రాజు త్వరలోనే చంద్రబాబుకు స్పష్టం చేయదలచుకున్నారు.ఇటీవల చంద్రబాబు చేపట్టిన 36 గంటల దీక్షకు కూడా అశోక్ గజపతి రాజు పార్టీ కేంద్ర కార్యాలయానికి రాలేదు. ఆయన పార్టీ కార్యాలయానికి వచ్చి దాదాపు ఏడాదిన్నర పైగానే ఉంది. అంటే పార్టీ అధినేత పై అసంతృప్తి కాదు. స్థానిక నాయకత్వంపై అసహనం ఆయనను కోట గుమ్మానికే పరిమితం చేసింది. ఇప్పటికీ స్థానిక నాయకులతో అశోక్ గజపతి రాజు కు విభేదాలు తొలగక పోగా మరింత తీవ్రమయ్యాయనే చెప్పాలి.దీంతో పాటు విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని విజయనగరం, బొబ్బిలి మినహా ఎచ్చర్ల, రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, నెలిమర్ల నియోజకవర్గాల్లో బలంగా లేదు. అక్కడ ఇప్పటికీ వైసీ?పీ బలంగా ఉంది. గత ఎన్నికల్లో వైసీపీ విజయనగరం జిల్లాలో క్లీన్ స్వీప్ చేసింది. మరోసారి ఆ అవకాశం ఇవ్వకూడదని అశోక్ గజపతి రాజు ఈసారి అసెంబ్లీకి పోటీ చేయాలనుకుంటున్నారు. ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళతారంటున్నారు. దీనికి చంద్రబాబు నుంచి కూడా పెద్దగా అభ్యంతరం వ్యక్తమయ్యే అవకాశాలు లేవు. అయితే పార్లమెంటుకు బలమైన అభ్యర్థిని చంద్రబాబు వెతుక్కోవాల్సి ఉంటుంది.

# అంతా ఒక్కటైనట్టేనా

అనంతపురం, నవంబర్ 12, (న్యూస్ పల్స్)అద్భుతాలు ఎన్నైనా జరగొచ్చు. అవి మనకు సంతోషంగా కన్పించవచ్చు. కానీ చూసేవన్నీ నిజం కావు. విన్నవన్నీ వాస్తవాలు కాదు. రాజకీయాల్లో ఇది అక్షర సత్యం. నిన్న జేసీ ప్రభాకర్ రెడ్డి, పరిటాల శ్రీరామ్ ఆలింగనాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇకేముంది అద్భుతం జరిగిపోయిందంటూ అనుకూల మీడియా ఆకాశానికెత్తింది. అంతటితో ఆగలేదు. ఇక అనంతపురం జిల్లాలో టీడీపీకి తిరుగులేదన్న రీతిలో బిల్డప్ ఇచ్చింది.గతంలో ఎన్ని చూడలేదు. బద్ధ శత్రువులు కలుసుకున్న ఘటనలు అనేకం. కానీ ఏం లాభం. ఎన్నికలు వచ్చేసరికి ఇద్దరివీ వేర్వేరు దారులే. కర్నూలు జిల్లాలో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, కేఈ కృష్ణమూర్తిలను చంద్రబాబు స్వయంగా కలిపారు. ఇద్దరూ ఒకటైతే తిరుగుండదన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరపడినట్లే నని చెప్పారు. కానీ ఏమయింది? ఫలితాలు అలా వచ్చాయా? ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకోక అందరూ ముఖానికి గుడ్డ వేసుకోవాల్సి వచ్చింది.జమ్మలమడుగులోనూ అంతే. రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డిలను కలిపామని, ఇక అక్కడ తమకు తిరుగుండదని చంద్రబాబు భావించారు. కానీ తర్వాత చంద్రబాబే చూశారు. ఇద్దరూ పార్టీని వీడిపోయారు. ఇప్పుడు జమ్మల మడుగులో టీడీపీకి దిక్కులేకుండా పోయింది. ఇప్పుడు జేసీ బ్రదర్స్ పరిస్థితి కూడా అంతే. కాల్వ శ్రీనివాసులు ప్రాధాన్యత తగ్గించేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి ఈ సీన్ క్రియేట్ చేశారని అనేవారూ లేకపోలేదు.కడుపులో కత్తులు.. నొసటిపైన నవ్వులు రాజకీయాల్లో మామూలే. జేసీ బ్రదర్స్ టైం ప్రస్తుతం బాగా లేదు. వారు పార్టీలో ఒంటరయ్యారు. తమకు పట్టు దొరికిందాకా కౌగిలించుకుంటూనే ఉంటారు. అందుకే పరిటాల శ్రీరామ్ ను జేసీ అక్కున చేర్చుకునే ప్రయత్నం చేశారు. జేసీ మనస్తత్వమే అంత. అంతే తప్ప ఆ రెండు కుటుంబాలు రాజకీయంగా కలిసినా మనసులు కలవవన్నది జగమెరిగిన వాస్తవం. అందుకే చూసే ఫొటోలను నమ్మకండి. వెయిట్ చేయండి. ఫలితం మీకే తెలుస్తుంది

# ఇళ్లల్లోకి వాన నీరు?తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

నెల్లూరు నవంబర్ 12, (న్యూస్ పల్స్నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని తీరప్రాంత గ్రామమైన నేలటూరు పాలెం మత్యకారుల గ్రామంలో వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వంట చేసుకోవడానికి కూడా స్థలం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు గ్రామంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయి.తీరప్రాంతనికి సమీప గ్రామాలు కావడంతో ఏ ముప్పు వస్తుందొనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి తమకు వసతులు కల్పించాలని కోరుతున్నారు. నేలటూరు పట్టపు పాలెం లో సుమారు 870 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి ధర్మల్ కేంద్రాలను ఏర్పడేటప్పుడు ఈ గ్రామాన్ని బయటకు తరలిస్తామని చెప్పిన రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు మాత్రం మరి పోతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాత్రమే ఈ గ్రామానికి నాయకులు వస్తున్నారని మత్స్యకారుల కష్టాలు మాత్రం తీర్చేవారు లేరని ఆవేదన చెందుతున్నారు. తరలింపు గ్రామం అని చెప్పి అభివృద్ధి చేయడం మరచారని, ఇటు అభివృద్ధి చేయక తరలింపు చేయక తాము ఎన్నో కష్టాలు పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. గత ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి తాగేందుకు నీరు లేక తిండి లేక పస్తులు ఉంటున్నామని మండల అధికారులు గ్రామాన్ని పరిశీలిస్తున్నారు గాని ఇప్పటి వరకు సహాయ చర్యలు చేపట్టడం లేదని అధికారులపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్న మత్యకార గ్రామస్తులు.

### తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో.రైతు మహా ధర్నా

సిర్పూరు నవంబర్ 12కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గ లోని.కేంద్ర ప్రభుత్వం రైతు వారి పంట కొనుగోలు పై హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే.కోనేరు.కోనప్ప.ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముందుగా కగజ్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్.ఆఫీస్.నుండి.రైతులు .నాయకులు తో కలసి పట్టణంలో ప్రధాన విధుల గుండా ర్యాలీ కొనసాగించారు తదనతరం సామల సదాశివ మాస్టర్ విగ్రహం వరకు చేరుకొని బస్టాండ్ సమీపం లోని మెయిన్ రోడ్డు మీద కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి కి నిరసన తెలుపుతూ ధర్నా నిర్వ హించారు వారి ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కలిపంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు పాల్గొన్నారు

# కేరళ మొట్టమొదటి స్వదేశీ ఎడ్యు యాప్ 'హోమ్‌స్కూల్'

కొచ్చి నవంబర్ 12 కేరళకు చెందిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఎఆర్) పవర్డ్ పర్సనలైజ్డ్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించే పాఠశాల తర్వాత స్వదేశీ-విద్యా యాప్‌ని ప్రారంభించింది. కొచ్చిలో జరిగిన కార్యక్రమం. యాప్ అనేక ప్రత్యేక లక్షణాలతో వస్తుంది మరియు సిబిఎస్ఇ మరియు స్టేట్ బోర్డ్ విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ మరియు సబ్జెక్ట్ నిపుణులచే తయారు చేయబడిన అధిక-నాణ్యత కంటెంట్‌తో నిండిపోయింది. రికార్డ్ చేయబడిన తరగతులతో పాటు, హోమ్‌స్కూల్' ఎఆర్ సాంకేతికతను ఉపయోగించి రెండు-మార్గం ఇంటరాక్టివ్ స్మార్ట్ క్లాస్‌రూమ్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రత్యక్ష తరగతులను కూడా నిర్వహిస్తుంది. హోమ్‌స్కూల్ యొక్క సహాయక అభ్యాస లక్షణం ప్రత్యక్ష సెషన్‌ల సమయంలో మరియు తర్వాత సందేహాలు మరియు ప్రశ్నలను సులభంగా క్లియర్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ యాప్‌లో కవర్ చేయబడిన అన్ని అంశాలకు సంబంధించిన విస్తృతమైన ఇ-లైబ్రరీ స్టడీ మెటీరియల్స్ కూడా ఉన్నాయి మరియు విద్యార్థులకు చివరి నిమిషంలో పరీక్షలకు సిద్ధం కావడానికి సహాయపడే అధ్యాయాల వారీగా పునర్విమర్శ వీడియోలను పరిచయం చేసిన విభాగంలో ఇది మొదటిది. యాప్ యొక్క స్టడీ మెటీరియల్స్ రిపోజిటరీ అన్నిఎన్సిఇఆర్టి పాఠ్యపుస్తకాల కోసం అధ్యాయాల వారీగా ప్రశ్న సమాధానాలను కూడా కలిగి ఉంటుంది.యాప్ లాంచ్‌పై హోమ్‌స్కూల్ వ్యవస్థాపకుడు మరియు సిఇఓజగన్థన్ రామ్ మాట్లాడుతూ "నాణ్యమైన కంటెంట్‌లో ఆవిష్కరణ, బోధనా విధానం మరియు స్థోమత హోమ్‌స్కూల్‌ను ప్రత్యేకం చేసే ముఖ్య అంశాలు. తరగతులు ఒక దశాబ్దానికి పైగా బోధనా అనుభవం ఉన్న శిక్షణ పొందిన సబ్జెక్ట్ నిపుణులచే నిర్వహించబడతాయి మరియు సమర్పకులు కాదు. మేము నిజ జీవిత ఉదాహరణల ద్వారా కాన్సెప్ట్ బిల్డింగ్ మరియు రీన్‌ఫోర్స్‌మెంట్‌తో గొప్ప కంటెంట్‌ను అందిస్తున్నాము. షార్ట్ నోట్స్, పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మైండ్ మ్యాప్, క్లాస్‌లో విద్యార్థుల దృష్టిని నిర్ధారించే ఇంటరాక్టివ్ వీడియో క్లాసులు, అధ్యాయాల వారీగా రివిజన్ వీడియోలు హోమ్‌స్కూల్ యొక్క కొన్ని ప్రత్యేక లక్షణాలు.ఇంగ్లీష్ మరియు మలయాళంలో ప్రారంభించబడిన ఈ యాప్ త్వరలో దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం హిందీని జోడించనుంది. హోమ్‌స్కూల్ మరింత ప్రాంతీయ భాషలో తరగతులను కూడా ప్లాన్ చేస్తుంది. హోమ్‌స్కూల్' సిబిఎస్ఇ యొక్క 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల అవసరాలను పరిష్కరిస్తుంది. పాఠశాల ట్యూటరింగ్ తర్వాత కాకుండా హోమ్‌స్కూల్ నీట్ మరియు జేఇఇ వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ తరగతులను కూడా నిర్వహిస్తుంది.హోమ్‌స్కూల్ స్మార్ట్ టీవీ మరియు ధరించగలిగే గాడ్జెట్‌ల వంటి ఇతర పరికరాలలో హోమ్‌స్కూల్ కంటెంట్ యొక్క ఆరోగ్యం, పోర్టబిలిటీ మరియు ప్రాప్యతను పర్యవేక్షించడానికి కొత్త ఫీచర్‌లను కూడా పరిచయం చేస్తుంది.

# 15వ డివిజన్ అభ్యర్థిని పసుపులేటి రజిని విజయాన్ని కాంక్షిస్తూ భారీ బైక్ ర్యాలీ

నెల్లూరు నవంబర్ 12, (న్యూస్ పల్స్ 15వ డివిజన్ జనసేన అభ్యర్థిని పసుపులేటి రజిని విజయాన్ని కాంక్షిస్తూ జనసేన నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా స్థానిక 15వ డివిజన్ జనసేన అభ్యర్థిని పసుపులేటి రజిని ప్రచారంలో భాగంగా గురువారం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నగర ఎన్నికల ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ప్రజాస్వామ్య పరిపాలన అందించాలనే దృఢ సంకల్పం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగర, గ్రామీణం లో భారతీయ జనతా పార్టీ కలయికతో 54 డివిజన్లలో జనసేన అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు . అధికార పార్టీ గత 3 సంవత్సరాలుగా ఏ విధంగానూ అభివృద్ధి సంక్షేమం సాధించ లేదన్నారు. ఉచిత పథకాల పేరుతో రాష్ట్ర ఖజానాకు గండి పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా రోడ్లు గుంతలమయంగా, అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు. రోజురోజుకి పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు , ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకులు సామాన్య మానవుడి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వంపై స్పందన లేకపోవడం అమానుషం ఉన్నారు. నెల్లూరు నగర గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికై జనసేన అభ్యర్థులను గాజు గ్లాస్ గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లను వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థిని పసుపులేటి రజని బాలాజీ నగర్ ప్రాంతంలోని ఇంటింటికి తిరుగుతూ తన విజయాన్ని కాంక్షిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైనిక జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఆర్సీ లేఖను బయటపెట్టిన కేశవ్

అనంతపురం, నవంబర్ 12, (న్యూస్ పల్స్)ఏపీ పీఆర్సీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ సీఎస్, డిస్కంలకు, ఇంధన శాఖ సెక్రెటరీకి ఒఖ ఇఖీఅ (ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) రాసిన లేఖను బయటపెట్టారు. ఏపీ డిస్కంలకు చెల్లించాల్సిన వేల కోట్ల సబ్సిడీ బకాయిల పెండింగ్‌పై లేఖలో ప్రస్తావించారు.రూ. 25,257 కోట్ల బకాయిలపై ఈఆర్సీ రాసిన లేఖను బయట కేశవ్ బయట పెట్టారు. ఈ నెల 9న ఏపీ ఈఆర్సీని కేశవ్ కలిశారు.. ఇంధన శాఖలో పరిస్థితులు, నిర్ణయాలపై ఫిర్యాదు చేశారు. ఈ భేటీ తర్వాత ప్రభుత్వానికి ఈఆర్సీ లేఖ రాసినట్లు తెలిపారు.ప్రభుత్వం నుంచి డిస్కంలకు రావాల్సిన రూ. 15,474 కోట్ల సబ్సిడీ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన 9783 కోట్ల ను విడుదల చెయ్యాలని.. బకాయిల చెల్లింపులపై 14 రోజుల గుడువుతో నోటీసులు ఇవ్వాలని సూచన చేశారు. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థల నుంచి 14 రోజుల్లో స్పందన రాకపోతే విద్యుత్ సరఫరా నిలిపివెయ్యాలని..డిస్కంలు మనుగడే ప్రమాదంలో పడిందని లేఖలో ప్రస్తావించారు.ఈఆర్సీ లేఖ కోసం క్లిక్ చేయండిడిస్కంలకు చెల్లించాల్సిన వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలనే ఆదేశాలు

కమిషన్ ఎందుకు ఇవ్వడంలేదని కేశవ్ ప్రశ్నించారు. వేల కోట్లు కట్టని ప్రభుత్వంపై కమిషన్ ప్రేమ చూపుతోందన్నారు. మూడు నెలలుగా ట్రూ అప్ పేరుతో ప్రభుత్వం భారం వేసిందని.. కమిషన్ పబ్లిక్ హియరింగ్ చేయడం లేదని, ప్రజల్లోకి వచ్చి అభిప్రాయ సేకరణ చేయడం లేదన్నారు. ప్రభుత్వం సుమారు రూ. 25 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని.. ప్రభుత్వం చెల్లించక పోవడం వల్ల ప్రజలపై భారం పడుతోందన్నారు.

# ముందుకొస్తున్న సముద్రం

విజయవాడ, నవంబర్ 12, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. దీంతో తీర ప్రాంత వాసుల్లో టెన్షన్ టెన్షన్ నెలకొంది. ఇక అటు విశాఖలో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. కొత్తవలస కిరండల్ రైలుమార్గంలో కొండచరియలు విరిగిపడి పట్టాలపై పడ్డాయి బండరాళ్లు. అనంతగిరి మండలం చిమిడిపల్లి సమీపంలో ట్రాక్‌పై బండరాళ్లు పడటంతో ఆ రూట్లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన అధికారులు అక్కడికి చేరుకొని పట్టాలపై పడిన రాళ్లను తొలగిస్తున్నారు.ఏపీపై మరో 24 గంటల పాటు వాయుగుండం ఎఫెక్ట్ ఉంటుందని ప్రకటించింది వాతావరణ శాఖ. వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తోంది. కుండపోత వానలకు చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలతో నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో అన్ని స్కూళ్లు, కాలేజీలకు ఇవాళ కూడా సెలవు ప్రకటించారు అధికారులు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.మరో 3 రోజుల పాటు వానలుచిత్తూరు జిల్లాలో వర్ష బీభత్సం ఓ రేంజ్‌లో ఉంది. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. స్వర్ణముఖీ నది ప్రవాహం ధాటికి ముగ్గురు కొట్టుకుపోయారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో జరిగిందీ ఘటన. 250 కాలనీ దగ్గర వరద నీటిలో కొట్టుకుపోయారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై వారిని కాపాడే ప్రయత్నం చేశారు.ఏపీపై మరో మూడు రోజులపాటు వాయుగుండం ఎఫెక్ట్ ఉంటుందని ప్రకటించింది వాతావరణ శాఖ. వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తోంది. కుండపోత వానలకు చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలతో నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో అన్ని స్కూళ్లు, కాలేజీలకు ఇవాళ కూడా సెలవు ప్రకటించారు అధికారులు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఐతే ఇప్పటికే వాయుగుండం ఎఫెక్ట్‌తో విలవిలలాడుతున్న ప్రజలకు..మరో పిడుగులాంటి వార్త చెప్పింది వాతావరణ శాఖ. అండమాన్‌లో రేపు మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని..ఈ నెల 17న కోస్తాంధ్ర వద్ద తీరం దాటనుందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది

## 32 వ డివిజన్ వైకాపా అభ్యర్థి తాళ్లూరి అవినాష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలి

### వైకాపా నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నెల్లూరు నవంబర్ 12నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని 32 వ డివిజన్ అధికార పార్టీ వైఎస్ఆర్ సిపి తరపున కార్పొరేట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తాళ్లూరు అవినాష్ గెలిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక శాఖ అభివృద్ధి చెందాలంటే వైకాపా అభ్యర్థులు విజయం చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ ఛైర్మన్ శ్రీ కొండ్రెడ్డి రంగారెడ్డి గారు, సిహెచ్ హరిబాబు యాదవ్ గారు, బెజవాడ మేఘనాథ్ సింగ్ గారు, మాజీ కౌన్సిలర్ ఉదయగిరి నరసింహులు గౌడ్గారు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గారు ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో 32 డివిజన్ నుంచి పోటీ చేస్తున్న తాళ్లూరి అవినాష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు ప్రశాంత్ బోస్ , శీలామరాండి అరెస్ట్?

జార్ఖండ్ నవంబర్ 12 : మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు ప్రశాంత్ బోస్ , ఆయన భార్య శీలా మరాండిని జార్ఖండ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసినట్లు సమాచారం. ప్రశాంత్ బోస్ మావోయిస్టు సీనియర్ నాయకులలో ఒకరు. మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా( ఓఅఅఐ ) చీఫ్‌గా ప్రశాంత్ బోస్ కొనసాగారు. ప్రశాంత్ బోస్ భార్య షీలా మరాండీ కూడా మావోయిస్టు పార్టీలో అగ్ర నాయకురాలు. వీరిద్దరిని జార్ఖండ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. 75 ఏండ్ల ప్రశాంత్ బోస్ గత కొంతకాలం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ప్రశాంత్ బోస్ ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్, పొలిట్‌బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్, ఈస్ట్రన్ రీజినల్ బ్యూరో సెక్రటరీగా కొనసాగుతున్నారు. నార్త్ ఈస్ట్ స్టేట్స్‌తో పాటు బీహార్, జార్ఖండ్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో విప్లవోద్యమాన్ని కోఆర్డినేట్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ బోస్ జార్ఖండ్‌లోని సరందా అడవుల నుంచి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు.ప్రశాంత్ బోస్ వెస్ట్ బెంగాల్‌లోని జాదవ్‌పూర్‌కు చెందినవారు. బోస్‌ను కిషన్ దా అలియాస్ నిర్భయ్, కిషన్, కాజల్, మహేశ్‌గా పిలుస్తారు.కిషన్ దా భార్య షీలా మరాండీ ప్రస్తుతం సెంట్రల్ కమిటీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. ఒడిశాలో 2006లో ఆమె అరెస్టు అయ్యారు. రూర్కెలా జైల్లో శిక్ష అనుభవించిన అనంతరం ఆమె విడుదలయ్యారు. ఐదేండ్ల క్రితం ఆమె తిరిగి సీపీఐ పార్టీలో చేరారు. షీలా మరాండీ జార్ఖండ్‌లోని ధన్‌బాద్ జిల్లాకు చెందినవారు. ఆమెను హేమ, ఆశా, భుదానిగా పిలుస్తారు.

# పుట్టపర్తిలో జోరు వానలు

అనంతపురంనవంబర్ 12, (న్యూస్ పల్స్) తుఫాను కారణంగా అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. గత రాత్రి నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షం సాయంకాలం అయినా తెరిపి ఇవ్వకపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. వ్యాపారులు, ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పలుచోట్ల భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి చిత్రావతి నది కి వరద నీరు పోటెత్తడంతో నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బుక్కపట్నం చెరువు నిండుకుండలా మారింది. పుట్టపర్తిలో లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో మోకాలు లోతు నీరు ఉండడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బుక్కపట్నం , కొత్త చెరువు, నల్లమాడ, ఓబులదేవరచెరువు, అమడగూరు మండలాల్లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. గొర్రెలు మేకల కాపరులు జీవాలను అడవికి తీసుకెళ్లి లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పశుగ్రాసం అందక జీవాల దెబ్బతినే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# కేకే లైన్ రైలు మార్గంలో అంతరాయం

విశాఖపట్నం నవంబర్ 12, (న్యూస్ పల్స్)వర్షాల కారణంగా కొత్తవలస కిరం డల్ కేకే లైన్ లో కొండచరియలు విరి గిపడటంతో రైళ్ల రాకపోకలు నిలిచి పోయాయి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షానికి తెల్లవారుజామున కేకే లైన్ లో సిమిడిపల్లి బర్రా రైల్వే స్టేషన్ ల మధ్య లో 66 వ టన్నెల్ కు 67 వ టన్నెల్కు మధ్యలో ఉన్న కొండ చరియలు విరి గిపడ్డాయి.బండరాళ్ళ విద్యుత్ తీగలను ఢీకొనడంతో కేకే లైన్ల విద్యు త్ తీగలు ధ్వంసమయ్యాయి దీంతో ఈరోజు ఉదయం నుంచి రైళ్ల రాకపో కలు నిలిచిపోయాయి.భారీ వర్షాలు కురుస్తుండటంతో రైల్వే లైన్ లో ఎక్క డ ఏ ప్రమాదం ముంచుకొస్తుం దోనన్న భయంతో రైల్వే శాఖ అధికారులు, రైల్వే శాఖ సిబ్బంది రైళ్ల రాకపోకలను నిలిపివేసి పునరుద్ధరణ చర్యలు చేప ట్టారు. కేకే లైన్ లో ఎక్కడ ఎక్కడ ప్రమాదకరంగ ఉన్నాయో గుర్తించి ముందుజాగ్రత్త చర్యలు చేపడుతు న్నట్లు రైల్వేశాఖ అధికారులు పేర్కొ న్నారు. సిమిడిపల్లి లో విరిగిపడిన కొండచరియలను తొలగించడానికి సుమారు ఐదు గంటల సమయం పడుతుందని, అప్పటివరకు రైళ్ల రా కపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు రైల్వే సిబ్బంది తెలిపారు.

# వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

### అప్రూవర్ గా మారిన వివేకా డ్రైవర్ దస్తగిరి

కడప నవంబర్ 12 వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అనుమానితులలో ఒకరైన షేక్ దస్తగిరి అప్రూవర్గా మారారు. దస్తగిరి వివేకాకు డ్రైవర్గా వ్యవహరిస్తున్నాడు. కేసును విచారిస్తున్న సీబీఐ నలుగురిని అనుమానితులుగా గుర్తించింది.అక్టోబరు 26న సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో ఎర్ర గంగిరెడ్డి సునీల్ యాదవ్ దస్తగిరి ఉమాశంకర్రెడ్డి పేర్లను అనుమానితులుగా చేర్చింది. ఛార్జిషీట్ దాఖలు చేయడానికి ముందు సిబిఐ నలుగురిని విచారించింది. తరువాత కోర్టు అనుమతితో వారిని అదుపులోకి తీసుకుంది. చార్జిషీట్కు నాలుగు రోజుల ముందు అంటే అక్టోబర్ 22న దస్తగిరి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా కోర్టు కూడా మంజూరు చేసింది.అదే రోజున సీబీఐ కూడా కడప జిల్లా సబ్కోర్టులో మరో పిటీషన్ వేసింది. అనుమానితుడు దస్తగిరి సీఆర్పీసీ సెక్షన్ 306 ప్రకారం అప్రూవర్గా మారుతున్నాడని కోర్టుకు తెలియజేసింది. వివేకా హత్యకు సంబంధించిన విలువైన సమాచారం దస్తగిరి వద్ద ఉందని మరిన్ని వివరాల కోసం ఆయన దర్యాప్తు సంస్థకు సహకరిస్తున్నారని సీబీఐ తన పిటిషన్లో పేర్కొంది.విచారణలో సీబీఐ మొత్తం నలుగురి వాంగ్మూలాన్ని నమోదు చేసింది ముఖ్యంగా దస్తగిరి. ఆయన వాంగ్మూలం కూడా మేజిస్ట్రేట్ ముందు జరగడంతో ఈ పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. హత్య కేసు విచారణ ముందుకు సాగాలంటే అప్రూవర్గా మారిన దస్తగిరి వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని సీబీఐ కోర్టుకు తెలిపింది.సీబీఐ ఛార్జిషీటులో పేర్కొన్న మరో ముగ్గురు అనుమానితుల అభిప్రాయాన్ని కోర్టు అడిగింది. ముగ్గురు అనుమానితుల తరపు న్యాయవాదులు దస్తగిరి అప్రూవర్గా మారడంపై అభ్యంతరాలు లేవనెత్తారని అయితే రికార్డ్ చేసిన వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ముందు చేసిన వాంగ్మూలాన్ని సమర్పించడానికి సీబీఐని ఆదేశించాలని కోర్టును అభ్యర్థించారని మేము విన్నాం.అనుమానితుల తరఫు న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని కోరగా తదుపరి విచారణను నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.ఈ పరిణామాలు వివేకా కేసు మంచి వేగంతో కదులుతున్నాయని సూచిస్తున్నాయి కానీ దస్తగిరి అప్రూవర్గా మారడం ఊహించని ఎత్తుగడ. ఈ మర్డర్ మిస్టరీకి మరో ట్విస్ట్ ఉంటుందా?

### ఎస్.కోట తాహశీల్దార్ కార్యాలయం ముట్టడి

విజయనగరం నవంబర్ 12విజయనగరం జిల్లాలో గిరిజనుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.. తమ ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం లేదని గిరిజనులు కదంతొక్కారు.. శృంగవరపుకోట తాసిల్దార్ ను ముట్టడించారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం దారపర్తి పంచాయితీ గిరిసిఖర గ్రామాల గిరిజనులు తమకి డోలీ మోతలు తప్పించాలని రహదారి సౌకర్యం నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో ను ముట్టడి చేశారు.. తమకు డోలి కష్టాలు తప్పడం లేదని.. అనేక సందర్భాలలో డోలీతో మోసుకు వచ్చే క్రమంలో అనేకమంది గిరిజనులు మరణిస్తున్నారని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తమ గోడును పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ కూడా అధికారులు రహదారి మంజూరు అయిందని మాయ మాటలు చెప్తూ కాలక్షేపం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకి కచ్చితమైన హామీ వచ్చే వరకు తాసిల్దార్ ఛాంబర్ నుండి కదిలే ప్రసక్తేలేదని వారు తెగేసి చెప్పారు..

# ప్రచారంలో ఎంపీ విజయ్ సాయి

విశాఖ నవంబర్ 12జీవిఎంసీ ఉపపోరుకు మరికొద్ది గంటలు మాత్రమే గడువు ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి.విశాఖ 31వ వార్డు ఉపఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎంపి విజయసాయి రెడ్డి పాల్గొని తమ పార్టీ అభ్యర్ది జైన్ తరపున ప్రచారంలో పాల్గోన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా 31వ వార్డు పరిదిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసిన ఎంపి ... ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు.

# అకాల వర్షాలతో ఉల్లి రైతులు కుదేలు



.తుగ్గలి/మద్దికేర నవంబర్ 12,( విభారె) అకాల వర్షాలతో ఉల్లి సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని తుగ్గలి మరియు మద్దికేర మండలాల పరిధిలో ఉల్లిని భారీ ఎత్తున రైతులు సాగు చేశారు.ప్రస్తుతం రైతులు ఉల్లి పంటను కోస్తూ గ్రేడింగ్ పనులను నిర్వహిస్తున్నారు.తుఫాను ప్రభావంతో పంట పొలాలపై ఉన్న ఉల్లి పంట పూర్తిగా తడిచిపోయింది.మరికొందరు ఉల్లిగడ్డలను సంచుల్లో నింపి తాత్కాలికంగా తార్పాలిన్ లతో టెంట్ లను వేసుకొని పండిన పంటను పరిరక్షించుకుంటున్నారు.ఉల్లిగడ్డ వర్షానికి తడిస్తే తక్కువ ధరకు వ్యాపారస్తులు

## తాత్కాలికంగా టెంట్లు ఏర్పాటు చేసుకున్న రైతులు

## తీవ్ర ఇబ్బందులలో ఉల్లి రైతుల

కొనుగోలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు రేయింబవళ్ళు పొలంలోనే ఉండి పండించిన పంటను పరిరక్షించుకుంటూన్నారు.ప్రభుత్వం రైతులపై దృష్టి సాధించి ధాన్యాన్ని కాపాడుకోవడానికి వేర్ హౌస్ లను ఏర్పాటు చేయాలని రైతులు తెలియజేస్తున్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో రైతులు వాటిని సద్వినియోగం చేసుకుంటారని రైతులు తెలియజేస్తున్నారు.అకాల వర్షాల వలన నోటిదాకా వచ్చిన పంట నీరుగారి పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.దళారీ వ్యవస్థ ద్వారా అందరూ బాగుపడుతున్నారు కానీ,రైతులు ఏ మూలను బాగుపడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు సుఖసంతోషాలతో జీవించినప్పుడే దేశాలు మరియు వ్యవస్థ కూడా బాగుపడతాయని రైతులు ప్రభుత్వానికి తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించాలని రైతులు తెలియజేస్తున్నారు. ఏడాది పొడవునా పంట మీద ఆధారపడి జీవించే రైతులను ప్రభుత్వం ఆదుకొంటూ, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని రైతులు తెలియజేస్తున్నారు.

## బస్ షెల్టర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ

డోన్ నవంబర్ 12,( విభారె) బస్ షెల్టర్ ను డోన్ పాత బస్టాండ్ లో మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు, స్థానిక పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద శుక్రవారం ఉదయం రావు బహదూర్ బుగ్గన శేషరెడ్డి బస్ షెల్టర్ ను ప్రారంభించారు ,ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మెన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ డోన్ ప్రజల కోసం మన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ బస్ షెల్టర్ ను ప్రారంభించడానికి నాకు చాలా ఆనందంగా ఉందని,అలాగే ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్లు హరికిషన్,జకీర్ ,కాన్సిలర్లు మల్లికార్జున రెడ్డి, రాజు,వెంకటేశ్వరమ్మ, రమణ,అశోక్, కాలేసా,నందు,తదితరులు వైసీపీ నేతలు కూడా పాల్గొన్నారు.



## నంద్యాల మండలం లో కాక పుట్టిస్తున్న జెడ్పీటీసీ ఎన్నికల

నంద్యాలనవంబర్ 12,( విభారె) నంద్యాల జడ్పీటీసీ ఎన్నికలు కాక రేపుతున్నాయి. ఆదినాయకులు రంగంలో దిగి ప్రతి ఊరూరు తిరుగుతున్నారు. శుక్రవారం నాడు ఉదయమే పులిమద్ది గ్రామంలో మాజి ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తెలుగుదేశం పార్టీ తరుపున జడ్పీటీసీ అభ్యర్థి . పై రెడ్డి అరుణను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు . గురువారం సాయంత్రం అయలూరు. సుగాలతాండ. బిల్లలాపురం. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైయస్ అర్ సీ పీ పార్టీ తరుపున జడ్పీటీసీ అభ్యర్థి గోకుల్ క్రిష్ణారెడ్డి ని గెలిపించాలని ఇంటీటా ప్రచారం నిర్వహించారు. ఏదిఏమైనా నంద్యాల జడ్పీటీసీ ఎన్నికలు నూవ్వానేనా అనే విధంగా జరుగుతున్నాయి.





# కోవిడ్ వారియర్స్ లను ప్రభుత్వం ఆదుకోవాలి




## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె ప్రసాద్ డిమాండ్

నంద్యాలనవంబర్ 12,( విభారె) కర్నూలు జిల్లాలో కోవిడా లో గత ఆరు నెలల నుండి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించి కోవిడ్ పేషెంట్లను కాపాడినందుకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం కోవిడా లో పనిచేసిన స్టాఫ్ నర్సులు. లాబ్ టెక్నిషియన్స్ లు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు. యమ్ యన్ ఓ యస్ .యఫ్ యన్ ఓ యస్ . శానిటేషన్ సిబ్బంది కి ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా వారిని విధుల నుండి తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు కోవిడ్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ బి విజయ రాజు నాయకులు కె శ్రీను ఏఐటీయూసీ కార్యాలయంలో కో వీడు ఉద్యోగస్తుల సమావేశంలో తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న ఉద్యోగాలను కూడా వుడా పీకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కరోనా కాలంలో తమ ప్రాణాలను తమ కుటుంబ సభ్యులను లెక్క చేయకుండా కరొన పేషెంట్లను కాపాడిన కోవిడా ఉద్యోగుల పెండింగు పద్ద వేతనాలు ఇచ్చి వారిని విధులకు హాజరు పరచాలి అన్నారు. అదేవిధంగా మెడికల్ లో కొత్తగా విడుదల కానున్న నోటిఫికేషన్లో పాత వారికి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా కోవిడా వారియర్స్ను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో వీడు వారియర్స్ భీమ్ ఆంజనేయులు . నాగ నరసింహులు. డి శోభారాణి. పి రాణి. టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న హుస్సేన్ పీరాకు ఆర్థిక సహాయం....

### టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి మాధవరావ్య

నందవరంనవంబర్ 12,( విభారె) మండల కేంద్రము లో మేజర్ గ్రామ పంచాయతీలో గతంలో నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వహించిన షేక్ హుస్సేన్ పీరా కు ఇటీవల పక్షవాత వ్యాధి రావడంతో కాలు, చేయి లో చలనము లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అస్వస్థతకు లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు దేశాయి మాధవరావు శుక్రవారం హుస్సేన్ పీరాను పరామర్శించి, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా మెరుగైన సేవలు కోసం అవసరమైతే రానున్న రోజుల్లో ఎటువంటి సహాయముకైనా నన్ను సంప్రదించవచ్చని హుస్సేన్ పీరా కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశాయి మాధవరావు హుస్సేన్ పీరా నందవరం గ్రామపంచాయతీ చేసిన సేవలను కొనియాడుతూ గతంలో నందవరంగ్రామ పంచాయతీపరదిలో నీటి సమస్య నిర్మూలనలో అత్యుత్తమ సేవలు అందించారని, అంతేకాకుండా ఇంటింటి నీటి కొలాయిల పథకంలో అమలు పరచడంలో ఎంతో శ్రమించి ఇంటింటి కొలాయి పథకమును అందరికీ అందేలా కృషి చేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బెస్త ఈరన్న, చాకలి శ్రీనివాసులు, చాకలి పంపయ్య, చాకలి వెంకటేష్, బసవరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన సంసారం చేస్తే..సుఖ వ్యాధులు రావు

నందికొట్కూర్(నవంబర్ 12,( విభారె) )పగిడ్యాల మండలం కొణిదెల గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ,పగిడ్యాల వైద్యాధికారులు మోహన్ మరియు శ్రీవల్లిక గారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 104 వైద్య అధికారి శ్రీవల్లిక మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది నాలుగు మార్గాల ద్వారా వస్తుంది, ఎక్కువగా వేరే దూరప్రాంతాలకు వెళ్లడం వారికి పరిచయం లేని వ్యక్తులతో అసురక్షితమైన శృంగారం లో పాల్గొనడం వలన హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందని చెప్పడం జరిగింది. లింక్ వర్కర్స్ స్కీం కర్నూల్ ఆఖీఖ ఖ. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో 105 గ్రామాలలో లింక్ వర్కర్ స్కీమ్ పనిచేస్తోందని మరియు హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధులు మరియు టీబీ గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఇక్కడ 50 మంది కి ఊఎం పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి నాగరత్నమ్మ ఆశ సూపర్ వైజర్, సరలదేవి ,లింక్ వర్కర్ రూబీన మరియు గ్రామం ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.




# రీమేక్ స్క్రిప్ట్ ను ఒరిజినల్ సబ్జెక్ట్ అనుకునేలా మార్పులు చేసారట..!




మెగాస్టార్ చిరంజీవి - మెహర్ రమేశ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ "భోళా శంకర్". గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ఈ ప్రాజెక్ట్ ని లాంఛ్ చేశారు. నవంబర్ 15 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఎక్కువ శాతం చిత్రీకరణ స్పెషల్ సెట్స్ లో షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అన్నాచెల్లెళ్ళ సెంటిమెంట్ నేపథ్యంలో ఆసక్తికరమైన కథాకథనాలతో ఈ సినిమా రూపొందబోతోంది.ఇది తమిళ 'వేదాళమ్' చిత్రానికి రీమేక్ అనే సంగతి తెలిసిందే. రీమేక్ అయినప్పటికీ ఒరిజినల్ స్క్రిప్ట్ మాదిరిగానే ఈ సినిమాపై దర్శకుడు మెహర్ రమేష్ వర్క్ చేశారని తెలుస్తోంది. చిరంజీవి ఇమేజ్ ని మెగా అభిమానులను దృష్టిలో పెట్టుకొని కథలో చాలా మార్పులు చేర్పులు చేసారట. దీని కోసం మెహర్ దాదాపుగా ఏడాదిన్నర పాటు కష్టపడ్డారట.'శక్తి' 'షాడో' వంటి రెండు భారీ డిజాస్టర్స్ అందుకున్న మెహర్ రమేష్ కు.. చాలా గ్యాప్ తర్వాత వచ్చిన మెగా అవకాశం కావడంతో "భోళాశంకర్" విషయంలో స్పెషల్ కేర్ తీసుకున్నారట. సీనియర్ రచయిత సత్యానంద్ సలహాలతో ఈ స్క్రిప్ట్ ను రెడీ చేశారని తెలుస్తోంది. ఇది రీమేక్ సబ్జెక్ట్ అని కాకుండా.. కొత్త కథ అనుకునేలా ఈ సినిమా ఉంటుందని అంటున్నారు.'భోళా శంకర్' చిత్రంలో చిరంజీవి చెల్లెలి పాత్రలో కీర్తి సురేష్.. హీరోయిన్ గా తమన్నా భాటియా నటించనుంది. రఘుబాబు - రావు రమేశ్ - మురళీ శర్మ - రవిశంకర్ - వెన్నెల కిశోర్ - తులసి - ప్రగతి - శ్రీముఖి - బిత్తిరి సత్తి - సత్య - గెటప్ శ్రీను - రష్మీ గౌతమ్ - ఉత్తేజ్ - ప్రభాస్ శ్రీను తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.మణిశర్మ తనయుడు మహతి స్వరసాగర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. డూడ్లే సినిమాటోగ్రాఫర్ గా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేయనున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు చూసుకుంటారు. రామ్ లక్ష్మణ్ - దిలీప్ సుబ్బరాయన్ ఫైట్ మాస్టర్స్ గా.. శేఖర్ డ్యాన్స్ మాస్టర్ గా వ్యవహరించనున్నారు.

# చిక్కుల్లో భారతీయుడు 2 కొత్త షెడ్యూల్?




భారతీయుడు 2 (ఇండియన్ 2) ఆరంభం నుంచి మేకర్స్ రకరకాల ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. బహుశా సినిమా హిస్టరీలోనే ఈ మూవీ నిర్మాత లైకా సుభాష్కరణ్ కు ఎదురైనన్ని చిక్కులు వేరొకరికి ఎదురు కాలేదేమో..! గత ఏడాది ఫిబ్రవరి నుండి సినిమా చిత్రీకరణ కోర్టు వివాదాలతో నిలిచిపోయింది. ఆ తర్వాత ఈ సంవత్సరం డిసెంబర్ నుండి తిరిగి ప్రారంభించేందుకు అన్ని విధాలా లైన్ క్లియర్ అవుతోంది. అయితే ఇంతలోనే మరో చిక్కుముడి వీడని పరిస్థితి ఎదురైంది.ఇండియన్ 2 మేకర్స్ కి ఇప్పుడు కాజల్ అగర్వాల్ రూపంలో కొత్త ఇబ్బందులు ఎదురయ్యాయి. తదుపరి షెడ్యూల్ లో పాల్గొనాల్సిన కాజల్ ప్రస్తుతం గర్భవతి. దీంతో ఈ పరిస్థితిలో షూటింగు లో పాల్గొనలేకపోవచ్చని ఊహాగానాలు సాగుతున్నాయి. మరి కాజల్ వచ్చే వరకు చిత్ర యూనిట్ వేచి చూస్తుందా లేక షూటింగ్ వాయిదా వేస్తుందా అనేది వేచి చూడాలి. మరోవైపు కాజల్ స్థానంలో వేరొకరిని తీసుకునే ఛాయిస్ ఉండకపోవచ్చని కూడా కథనాలు రావడం విశేషం.లైకా ప్రొడక్షన్స్ కి శంకర్ కి మధ్య కమల్ విజయవంతంగా మధ్యవర్తిత్వం వహించి విభేదాలను పరిష్కరించినట్లు చెబుతుండగా.. మరోవైపు కోర్టులోనూ లైకాకు అనుకూలంగా తీర్పు వెలువడడంతో శంకర్ తప్పనిసరి పరిస్థితిలో ఆర్.సి 15ని వాయిదా వేసుకుని ఇప్పుడు ఇటువైపు ఆలోచిస్తున్నారు. భారతీయుడు 2 చిత్రీకరణ ఇంకా వంద రోజులు పైగా మిగిలి ఉంది. అప్పటివరకూ చరణ్ వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ ఇంతలోనే కాజల్ తో వచ్చిన చిక్కును కూడా శంకర్ ఇబ్బందికరంగా పరిగణిస్తున్నారు.సిద్ధార్థ్- రకుల్ ప్రీత్ సింగ్ - ప్రియా భవానీ శంకర్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారతీయుడు 2కి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు.

# 'రాధే శ్యామ్' అప్డేట్ కోసం రెబల్ స్టార్ ఫ్యాన్ సూసైడ్ లెటర్..!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పీరియాడికల్ ప్రేమకథా చిత్రం "రాధే శ్యామ్". 1970స్ కాలం నాటి ఇటలీ బ్యాక్ డ్రాప్ కథాంశంతో దర్శకుడు కె కె రాధాకృష్ణ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. కృష్ణంరాజు సమర్పణలో యూవీ క్రియేషన్స్ - టీ సిరీస్ - గీతాకృష్ణ సంస్థలు కలసి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. విడుదలకు రెండు నెలలు మాత్రమే సమయం ఉన్నా చిత్ర బృందం ప్రమోషన్స్ చేయడం లేదని అభిమానులు నిరాశకు గురవుతున్నారు.'రాధే శ్యామ్' సినిమా పాటలు మరియు ఇతర కంటెంట్ కోసం అందరూ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. మూడేళ్ళ క్రితం మొదలైన ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు ఫస్ట్ లుక్ - గ్లిమ్స్ - టీజర్ మాత్రమే రిలీజ్ అయ్యాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్నా ప్రభాస్ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకపోవడం.. ఇంకా ఫస్ట్ సింగిల్ కూడా వదలకపోవడం పై డార్లింగ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అసహనం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అదే సంక్రాంతి కి విడుదలయ్యే 'ఆర్.ఆర్.ఆర్' 'భీమ్లా నాయక్' నుంచి వరుస అప్డేట్స్ వస్తుండటం వారికి బాధ కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో 'రాధే శ్యామ్' దర్శకుడు రాధాకృష్ణను - యూవీ క్రియేషన్స్ ను ట్రోల్స్ చేస్తూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అయితే ఇప్పుడు వారి అసహనం తారా స్థాయికి చేరుకొంది. ఎంతవరకు అంటే ఏకంగా సూసైడ్ లెటర్ రాసే వరకు వెళ్ళింది. ప్రభాస్ అభిమాని ఒకరు యువీ క్రియేషన్స్ సంస్థకు నవంబర్ 11వ తేదీన సూసైడ్ నోట్ పేరుతో లేఖ రాశారు. ఇంతవరకు ఒక లెటర్ కూడా రాయని తాను సూసైడ్ నోట్ రాస్తానని కలలో కూడా అనుకోలేదని.. మీరు అప్డేట్స్ ఇవ్వకపోవడం వల్ల రాయక తప్పడం లేదని అభిమాని ఇందులో ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం తన చావు చూసైనా 'రాధేశ్యామ్' అప్డేట్ ఇస్తారని అనుకొంటున్నానని అభిమాని లేఖలో మరింత భావోద్వేగానికి లోనయ్యారు. చాలా రోజులు వేచి చూసేలా చేశారని.. ఇంక వెయిట్ చేసింది చాలని పేర్కొన్నాడు. అంతటితో ఆగకుండా తన చావుకి కారణం యూవీ క్రియేషన్స్ టీమ్ మరియు డైరెక్టర్ రాధాకృష్ణ కుమార్ అని మెన్షన్ చేసాడు. చివర్లో చిన్న మనవి అంటూ ఫ్యాన్స్ ఎమోషన్స్ తో ఆడుకోవద్దు.. ఇట్లు రెబెల్ స్టార్ ఫ్యాన్ అంటూ డై హార్డ్ ఫ్యాన్ విన్నవించుకొన్నారు. మరో అభిమాని ఈ లేఖను ట్విట్టర్ లో పోస్ట్ చేస్తూ ఇది ప్రతి ఒక్కరి ఆవేదని అని 'రాధే శ్యామ్' మేకర్స్ ని ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మరి త్వరలో యూవీ టీమ్ ప్రమోషనల్ కంటెంట్ ని వదిలి డార్లింగ్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తారేమో చూడాలి.కాగా ప్రభాస్ కెరీర్ లో 20వ సినిమాగా వస్తున్న "రాధే శ్యామ్" లో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించింది.

# రెండు సెమీ ఫైనల్స్ మధ్య ఇన్ని పోలికలా.. ? మిరాకిల్ అంటున్న విశ్లేషకులు



టీ20 ప్రపంచ కప్-2021లో భాగంగా నవంబర్ 11న జరిగిన రెండో సెమీ ఫైనల్స్లో అండర్ డాగ్స్గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. పాక్కు ఊహించని షాకిచ్చి ఫైనల్స్కు దూసుకెళ్లింది. అంతకుముందు రోజు(నవంబర్ 10) న్యూజిలాండ్ సైతం ఏ మాత్రం అంచనాలు లేకుండా బరిలోకి.. దిగి పటిష్ట ఇంగ్లండ్ను మట్టికరిపించి తుది సమరానికి అర్హత సాధించింది. అయితే, 24 గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు సెమీ ఫైనల్స్లో కొన్ని ఆసక్తికర పోలికలు విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రెండు మ్యాచ్లు రెండు వేర్వేరు నగరాల్లో జరిగినా.. అందులో చాలా విషయాలు యాదృచ్ఛికంగా ఒకేలా ఉన్నాయి. న్యూజిలాండ్-ఇంగ్లండ్ మధ్య అబుదాబి వేదికగా జరిగిన తొలి సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో గెలుపొందగా.. పాకిస్థాన్-ఆస్ట్రేలియా జట్ల మధ్య దుబాయ్ వేదికగా జరిగిన రెండో సెమీస్లో ఆసీస్ ఇదే మార్జిన్(5 వికెట్ల తేడా)తో పాక్పై విజయం సాధించింది. తొలి సెమీస్లో న్యూజిలాండ్ ఓ ఓవర్ ముందుగా లక్ష్యాన్ని(167 పరుగులు) ఛేదించగా.. రెండో సెమీఫైనల్లో ఆస్ట్రేలియా కూడా పాక్పై ఇదే తరహా(19 ఓవర్లలో 177 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది)లో విజయం సాధించింది. రెండు సెమీ ఫైనల్స్లో కివీస్, ఆసీస్ జట్లు చివరి 5 ఓవర్లలో 60 ప్లస్ పరుగులు చేయాల్సి వచ్చింది. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. రెండు మ్యాచ్ల్లో కివీస్, ఆసీస్ జట్లకు చివరి రెండు ఓవర్లలో 22 పరుగులు అవసరం కాగా.. మరో ఓవర్ మిగిలుండగానే ఇరు జట్లు టార్గెట్ను చేరుకున్నాయి. ఇదిలా ఉంటే, నవంబర్ 14న జరిగే తుది సమరంలో ఆసీస్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి.

## కరుణ్ నాయర్ అయిపోయాడు.. ఇప్పుడు విహారి వంతు

న్యూజిలాండ్తో రెండు టెస్టుల సిరీస్కు 16 మందితో కూడిన టీమిండియాను శుక్రవారం బీసీసీఐ ఎంపికచేసిన సంగతి తెలిసిందే. కోహ్లి, రోహిత్తో పాటు బుమ్రా, షమీ, రిషబ్ పంత్ ఈ సిరీస్కు దూరంగా ఉండనున్నారు. కాగా కోహ్లి రెండో టెస్ట్ ఆడే అవకాశం ఉన్నందున ఇప్పటికైతే తొలి టెస్టుకు రహానే సారధ్యం వహించనున్నాడు. సీనియర్ ఆటగాళ్లకు రెస్ట్ పేరుతో విశ్రాంతి ఇవ్వడంతో కేఎస్ భరత్, జయంత్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్లు ఎంపికయ్యారు. ఇక ఇంగ్లండ్తో టెస్టు సిరీస్లో గాయపడిన శుబ్మన్ గిల్ కూడా తుది జట్టులోకి వచ్చాడు. ఇలా కొత్త ఆటగాళ్లకు చాన్స్ ఇవ్వడంతో జట్టు కొత్తగా కనిపిస్తున్నప్పటికీ హనుమ విహారిని ఎంపిక చేయకపోవడంపై అభిమానులు పెదవి విరుస్తున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190